
# ఈ తరం కథ

మువ్వా శ్రీనివాస్



కాలింగ్ బెల్ మోగింది!

సావేరి తలుపు తీయగానే గుట్కావాసన గుప్పుమంది. అదే ఇంతకు ముందైతే కాలుతున్న గంధకం వాసనేసేది.

"ఇంట్లో ఇల్లాలిని అర్థానికి అర్థాంగిని పెట్టుకుని అర్థరాత్రివేళ ఈ అర్థం లేని తిరుగుళ్లేవిట్రా" అని భర్త చెంపమీద చాచికొట్టాలన్న కోపాన్ని సరిగ్గా అప్పుడే గోడగడియారం కొట్టిన ఒకే ఒక్క గంట విపరీతం చేసింది.

భోజనం చేసే వచ్చుంటాడని తెలుసు. అయినా అడగాలి. "భోంచేస్తారా?" అడిగింది సావేరి భయంగానే. "చేసొచ్చా" అన్నాడు పొడిగా.

ఆ మాటకు మరోపాట జతచేసి 'నువ్ చేశావా?' అని భర్త తనని ప్రశ్నించుంటే చేయక పోయినా చేసినంత సంతోషించుండేది సావేరి ఆ క్షణంలో.

ఆకలవుతున్నా అన్నం తినాలనిపించట్లేదు. అలాగే సోఫాలో చతికిలబడి పాత వారపత్రిక చేతిలోకి తీసుకుని కొంచంసేపు తిరగేసి అక్కడే నడుంవాల్చింది.

ఓ మనిషి ఆత్మహత్య చేసుకోవడానిక్కావాల్సిన విరక్తి, విసుగు ఆమెకు తన జీవితం మీద పుట్టి చాన్నాళ్ళయింది. చాన్నాళ్ళూ అంటే తన భర్త భార్య బ్రతికుండగానే మరో ఆడదాన్ని కూడా భరిస్తున్నాడు అనీ, ఆమెతో కాపురం చేస్తున్నాడని తెలిసిన నాటి నుండి!

ఆ మాటకొస్తే, భర్త మనసులో తనక్కాకుండా మరో ఆడదానికి స్థానం ముందని తెలిసిన మొదటిక్షణంలోనే మానసికంగా చనిపోయింది సావేరి.

"రోజూ ఇలా ఆలస్యంగా వస్తున్నారీ మధ్య. ఇదేం బాగోలేదు" అంటూ ఓ రోజు నిలదీసింది భర్తను కళ్ళలో ఉబికిన చీరకొంగుతో తుడుచుకుంటూ.

"ఆలస్యంగానైనా వస్తున్నానుగా. వద్దంటే చెప్పు అసలు రావడం మానేస్తాను"–భర్త మాటల్లో అంత కాఠిన్యాన్ని ఇంతకుముందెన్నడూ ఆమె గమనించలేదు.

"నేను మీకేం అన్యాయం చేశానండీ నన్నిలా ఏడిపిస్తారు. ఇంతకుముందులా నవ్వుతూ సరదాగా మాట్లాడడంలేదు. మాట్లాడించాలంటేనే భయంపుడ్తున్నంత సీరియస్‌గా ఉంటున్నారు". భోరున వర్షం కురిసినట్లైంది ఆమె కళ్ళల్లోంచి.

"ఛీఛీ! ఇంటికి రావాలంటే చాలు అందుకే నాకు చిరాకు. ఎప్పుడూ ఒకటే ఏడుపులు, పెడబొబ్బలు, అక్కడికి నిన్ను నేను కొట్టి హింసిస్తున్నట్లు" విసుగ్గా అన్నాడు.

"తిట్టినా కొట్టినా సంతోషంగా భరిస్తుందీ కానీ ఇలా ఇంట్లో సరిగ్గావుండక, వున్న కొంచంసేపు మాట్లాడక ఇతోధికంగా హింసించే భర్తను మాత్రం భరించలేదండీ ఏ ఆడదైనా" అని తను కొస్తున్న ఎక్కిళ్ళ స్వరంతోనే అంది.

కానీ అతను ఇవేమీ పట్టించుకోకుండా లోపలకు వెళ్ళి వెంటనే బట్టలు తీసుకొని బయటకు వెళ్ళబోతుంటే అడ్డుకుంది సావేరి.

"ఈ టైమ్‌లో మళ్ళీ ఎక్కడికండీ వెళ్తున్నారు?" ఎంతో ఆందోళనగా అడిగింది. "ఎక్కడ్నుంచి వచ్చానో అక్కడికే వెళ్తున్నాను, ఎక్కడ శాంతి సుఖం దొరుకుతాయో అక్కడికే వెళ్తున్నాను" చెప్పాడతను ఆవేశంగా.




ఇద్దరు దొంగలు ఒక హోటల్లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

గాంధీనగర్‌లో ఇళ్లన్నీ దోచేశాన్రా! ఒక్క ఇల్లు తప్ప చెప్పాడు మొదటి దొంగ.

ఏం? ఎందుకు వదిలావు? కంగారుగా అడిగాడు రెండో దొంగ.

అది మా ఇల్లే కనుక!

"చూడు సావేరి!"

ఆ పిలుపుకి ఆశ్చర్యంగా భర్త కళ్ళలోకి సూటిగా చూసింది. మొదటిసారి భర్త తనని పూర్తి పేరు పెట్టిపిలుస్తున్నాడు 'సావేరి' అంటూ! పదేళ్ళ కాపురంలో రోజూ 'సారూ' అని ముద్దుగా పిలిచిన జ్ఞాపకమే తప్పించి ఇలా పిలిచిన గుర్తులేదు.

"ఇక నీ దగ్గర దాపరికం అనవసరం. నేను కొలీగ్ కస్తూరి ఒకర్నొకరు ఇష్టపడ్డాం. కస్తూరి అందాన్ని చూసి ఎందరో ఆడవాళ్ళు అసూయ చెందినట్లే విధి కూడా అసూయచెంది భర్తను చాలా చిన్నవయస్సులోనే ఆమెకు దూరం చేసింది. కస్తూరి అందంమీద ఆకర్షణ, ఆమె జీవితం మీద జాలి సానుభూతి ఏర్పడి ఆమెను నేను చేరదీశాను. నీకే కాదు కస్తూరి క్కూడా నేను ఆల్‌మోస్ట్ భర్తలాంటివాడ్నే!" చెప్పాడు లేని గద్గదస్వరాన్ని అతికష్టమ్మీద గొంతులోకి నింపుకుంటూ.

అప్పుడు సావేరి నవ్వింది. రెండుపెదాల కదలికను నువ్వు అని నిర్వచిస్తే అది నవ్వే! ఆనందంతో నవ్వేనవ్వు వేరు. ఆవేదనతో నవ్వే నవ్వు వేరు. ఆనందంతో నవ్వుతున్నప్పుడు పెదాలు వ్యాకోచిస్తాయి. మొదటిది ఆహ్లాదం. రెండోది ఆవేదన, అసహ్యం, ఆక్రోశం!

ముమ్మాటికీ సావేరి రెండోరకం నవ్వేనవ్వింది. ఆ రోజు నుంచీ సావేరి భర్త పడగ్గదిలో పడుకోవడం మానేసింది. హాల్లో ఇలా సోఫాలోనే పడుకుంటోంది. అదేరేటో ఆ రోజు నుంచీ ఆమెకు భర్త పరాయి మగాడిలానే అనిపిస్తున్నాడు.

అర్ధరాత్రి బెల్‌కొట్టి ఇంట్లోకొచ్చే భర్తను చూస్తుంటే చెప్పిమరీ దొంగతనం చేయడానికి ఇంట్లోకి ప్రవేశిస్తున్న డెకాయిట్‌లా అగుపిస్తున్నాడు భర్త. కాదూ మరి! తన ఆనందాన్నీ, సుఖాన్నీ, సర్వస్వాన్నీ నిలువెత్తు దోపిడీ చేసిన తనభర్త దొంగకాక మరేమవుతాడు!?

పరాయిస్త్రీ సంగమంతో అపవిత్రుడయిన అతన్ని తిరిగి ఎలా ఆహ్వానించగలదు తన పరిష్వంగంలోకి!?

తనకూ కొన్ని అభిరుచులున్నాయి, కొన్ని ఆలోచనలున్నాయి. అలాగని అత్యాశలేంలేవు. భర్త తనకు మాత్రమే స్వంతం కావాలనుకోవడం అత్యాశ ఎందుకౌతుంది?

★ ★ ★

రాయడం ఆపి ప్యాడ్ పక్కనపెట్టి చేతివేళ్ళు విరుచుకుంది ఇందుమతి.

అప్పటి వరకూ రాసిన కథను చదివి 'ఫర్వాలేదు. కథ బాగానే సాగుతోంది' అని అనుకుంది ఆమె.

తర్వాతేం రాయాలి? స్పేస్ ఆఫ్‌ది స్టోరీ బాగా ఎలివేట్ చేయాలి కనుక, చాన్నాళ్ళ తర్వాత సావేరిని భర్త దగ్గరకు తీసుకోబోయినట్లు......

★ ★ ★

సోఫాలో వాలిన సావేరికంటికి కునుకెప్పుడు పట్టిందో తెలీదు. అలా నిద్రలోకి జారుకుంది. తన భుజం మీద బరువు పడినట్లు, పడి చిన్నగా పాకుతున్నట్లు అనిపించి వెంటనే కళ్ళు తెరిచి చూసింది ఉలిక్కిపడి.


అప్పటికే తనని ఆక్రమించే ప్రయత్నంలో ఉన్న భర్త! లేని బలాన్నంతా కూడదీసుకుని అతన్ని ఒక్కసారిగా విదిలించుకుని దూరం జరిగింది సావేరి.

ఆమె ప్రవర్తనకు కదిలిపోయి వింతగా చూస్తూ "వ్వాట్ సామా! వాట్ హేపెండ్? అయినా ఈ మధ్య ఇక్కడ హాల్లో పడుకుంటున్నావేంటి సారూ!?" అడిగాడు అమాయకత్వాన్ని గొంతులో నింపుకుని.

"మీ సారూ చచ్చిపోయి చాన్నాళ్ళయింది. సారూ ఈజ్ నో మోర్ ఫర్ యూ! ఐ యామ్ సావేరి... జస్ట్ సావేరి!" తీవ్రమైన స్వరంతో చెప్పింది ఎటోచూస్తూ, భర్తవైపు క్రీగంట చూడటానిక్కూడా కష్టం లేదన్నట్లు టేకిట్ ఈజీ సారూ! అయినా మరీ అంత కోపమైతే ఎలా? ప్లీజ్... కమాన్ ఐసే!" అని ప్రాధేయపడుతున్న

డాక్టర్‌గారూ! మీరు వంటినొప్పికి ఇచ్చిన మాత్ర వేసుకున్నా. నొప్పి మరీ ఎక్కువైంది అంది తాయారమ్మ.

"అవునమ్మా. నువ్వు అదేగా అడిగావు. "ఒంటినొప్పికి మందివ్వండి" అన్నావా లేదా? ఒంటినొప్పి రావాలని అడుగుతున్నావేమోనని ఆ మాత్ర ఇచ్చాను" అన్నాడు డాక్టర్.



భర్తవైపు—జస్ట్ ఎట్ ఏ గ్లాన్స్—చూసి మళ్ళీ రెండోరకం నవ్వేనవ్వింది. కోపంతో ఆమె పెదాలు వణుకుతున్నాయి.

అతని కవసరమైనప్పుడు గడ్డంపట్టుకుని బతిమాలడానికీ, కాళ్ళు పట్టుకుని ప్రాధేయపడటానికీ వెనకాడని భర్త, ఆ అవసరం భార్యనూ అప్పుడప్పుడూ ఎంతైనా అవసరమనీ, ఆ బయలాజికల్ నీడ్ అనే అవసరం అనవసరం అనిపించే వయస్సింకా ఆమెకు రాలేదనీ ఎందుకు అర్థం చేసుకోడు?

భర్త మాటల్లోనే ఒకప్పుడు తను అప్పుడే వికసించిన కమలంలా ఉండేదట. అప్పుడే వికసించిన కమలం ఎప్పుడూ 'అపుడే వికసించినట్లు' ఎలా ఉండగలదు? అగుపించాలనే కమలానికి ఉన్నా అందుకు ప్రకృతి ధర్మం అంగీకరించదు గదా!

అందుకే ఇప్పటి భర్త మాటల్లో తను సైన్స్ ల్యాబ్‌లో ఉంచే స్కెలిటెన్ లా ఉంటుందట. తన రక్తాన్ని పంచి తన మాంసంలోంచి రెండు ముద్దల్ని కోసి ఇద్దరు పిల్లలకు తల్లయింది. పదేళ్ళ కాపురంలో ఆ సోకాల్డ్ భర్తకు పతిసేవ పేరుతో రెక్కలు ముక్కలు చేసుకుంది. మరి స్కెలిటెన్‌లా కాక స్కైలార్క్ లా మెరువలేదు కదా!

మరో ప్రయత్నం అన్నట్లు అతను ఆమెను సమీపించబోతుంటే దూరం జరిగి రెండు చేతులతో నమస్కారం చేస్తూ చెయ్యెత్తి మీకు నమస్కారం చేస్తాను. దయచేసి నన్ను తాకద్దు. "భర్త చనిపోయాడన్న బాధతో ఓ అమ్మాయితో కొంతకాలం, భర్త వదిలేశాడన్న జాలితో ఇంకో అమ్మాయితో ఇంకొంతకాలం కాపురం చేసే మీ అంత విశాల హృదయం నాకులేదు. అలాగే భర్త చచ్చిపోతే మరో వ్యక్తిని భర్తగా స్వీకరించిన ఆ మహాతల్లి ఎవరూ... ఆ... ఆ కస్తూరికున్నంత సర్దుకుపోయే గుణం కూడా నాకు లేదు. నా చివరి నాలో కలిసిపోయేంత వరకూ నా భర్త నాకు మాత్రమే స్వంతమైవుండాలని కోరుకునే ఓ మామూలు ఇల్లాల్ని నేను. దయచేసి నన్నింకెప్పుడలా తాకే ప్రయత్నం కూడా చేయకండి" చెప్పింది సావేరి ఎంతో ధైర్యంగా.

"అంటే నీ దృష్టిలో నేను చనిపోయినట్లా ఇప్పుడు!? ఉండే కొంచీ ఏంటే పెట్రేగిపోతున్నావ్?" కోపంగా ప్రతిధ్వనించిందతని గొంతు ఆ గదిలో. పదేళ్ళ కాపురంలో ఎప్పుడూ లేంది మొదటిసారిగా పెట్రేగి పోతున్నాను అంటే కారణమేంటీ... మీరు కదూ! ఒకప్పుడు మీరే ప్రపంచం అనుకుని మీ సేవలోనే స్వర్గసుఖం ఉందని భావించిన నేను ఈ రోజు మీ స్పర్శకే కాదు మీతో మాట్లాడటానికి కూడా సుముఖంగా లేనంటే కారణం కేవలం మీ స్వయంకృపరాధమే! అయినా నాకు తెలీకడుగుతాను ఆవిడగారు అలిగారా లేక ఇంట్లోకి రాకూడదా?" వెటకారం మిళితమైన వేదనని వెళ్ళగక్కింది సావేరి.

అంతే ఆ మాటలకు కోపం తారాస్థాయికి చేరిన అతను ఛళ్ళున ఆమె చెంపమీద కొట్టాడు. కళ్ళెర్ర చేయలేదు, ఎత్తిన అతని చెయ్యి ఆపలేదు. రెండో చెంపకూడా చూపించింది.

"కొట్టండి. కావాలంటే చంపండి హాయిగా చస్తాను. అంతకంటే భాగ్యం లేదు. ఆ మహాతల్లి పుణ్యమా అని ఇంటిని నరకం చేసినా ఎందుకు బ్రతికున్నానంటే మీ కోసం కాదు పిల్లలకోసం. ఇప్పుడు చెప్తున్నాను నా నిర్ణయం. వీళ్ళు నాకే కాదు మీకూ పిల్లలే. ఏం చేసుకుంటారో చేసుకోండి. మీరు ఆ కస్తూరిని మరిచిపోవాలి. దానింటికి వెళ్ళడం మానెయ్యాలి. లేనిపక్షంలో నా శవం చూస్తారు. ఇదిగో ఆ ఫ్యానుకు రేపీపాటికి నా శవం వేలాడుతుంటుంది జాగ్రత్త" అంటూ తన నిర్ణయాన్ని కుండబద్దలుకొట్టినట్లు చెప్పేసింది.

అతను మారుమాట్లాడకుండా బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయాడు.

జలార్ద్రమైన కళ్లను మూసుకున్నా వాటిలోంచి కన్నీటిధార ఆగడం లేదు. సావేరి ఆలోచించసాగింది. భర్త కస్తూరిని మర్చిపోతాడా? రేపట్నుంచి ఆఫీసయిపోగానే నేరుగా ఇక్కడికే వస్తాడా??

★ ★ ★

కాలింగ్ బెల్ మోగింది.

ప్యాడ్ పక్కనపెట్టి తలుపుతీసిన ఇందుమతికి గుట్కా వాసన గుప్పుమంది.

అర్థరాత్రి అందరూ ఆదమరిచి నిద్రబోతున్న ఆ సమయాన గోడగడియారం ఎప్పట్లా ఒకే ఒక్క గంటను కొట్టింది.

అప్పుడే అంత సమయం అయ్యిందా? అంటే కథ రాయడంలోపడి తను కాలాన్నే మరిచిపోయింది.

భర్త ఎదురుగా గాలికి రెపరెపలాడుతోన్న కాగితాలను చూసి ప్యాడు చేతిలోకి తీసుకొని విసురుగా విసిరేస్తూ.

"కథా!? ఇంకా లాస్ట్‌వర్డ్ లెటరేమో అనుకున్నా. సూసైడ్ చేసుకుందామను కున్నదానివి కథలు రాయడం మొదలుబెట్టావా? అద్సరే ఇంతకీ ఎప్పుడు ఎటెమ్ప్ట్ చేసుకుంటున్నావ్ సూసైడ్?" అడిగాడు ఆమెభర్త ఎంతో హేళనగా.

అతని మాటలు ఇందుమతి హృదయాన్ని గునపంతో పొడిచినట్లు పొడుస్తున్నాయి. అంచేత తన చావు అతనికే మాత్రం సమస్యకాదు. సమస్యగావున్న రెండిళ్ళ ప్రయాణానికి పరిష్కారం మాత్రమే!

కానీ నిజమైన సమస్య మొదలయ్యేది తను జన్మనిచ్చిన పిల్లలకు. ఎదురుగా మంచంమీద నిద్రబోతున్న పిల్లలిద్దరి ముఖాల్లోకి అమాయకత్వం చూసేసరికి ఈసారి ఆమె హృదయం కూడా జలార్ద్రమైంది.

తన ఆత్మహత్యతో భర్తను శిక్షించాలనుకుంటే ఆ శిక్ష భర్త బదులు పిల్లలకు వర్తిస్తుందన్న ఆలోచన ఆమెలో దృఢంగా మెదిలింది.

ఫ్యాను గాలికి రెపరెపలాడుతున్నాయి కాగితాలు. ముందు కథ పూర్తి చేయాలి అనుకుంటూ వెంటనే ముగింపు వాక్యం రాసిందిలా—'ఆరింటికి వస్తాడని ఊహించిన సావేరి సరిగ్గా ఏడింటికి ఫ్యానుకు అపురూపంగా దాచిపెట్టుకున్న పదేళ్ళకిందటి పెళ్ళినాటి తలంబ్రాల చీరతో ఉరేసుకుంది'.

రాసిన ఆ వాక్యాన్ని తిరిగి చదివి ఇంతకన్నా స్టుపిడ్‌కంక్లూజన్ మరోటిలేదు. అసలీకథలు రాసేరైటర్స్, సినిమాలు తీసే డైరెక్టర్సే 'స్త్రీ' జీవితాన్ని ఓ గిరి గీసి ఎదగకుండా చేస్తున్నారు. ఇటువంటి సందర్భాల్లో ఆత్మహత్యే శరణ్యంగా చిత్రీకరిస్తూ 'స్త్రీ'కి తప్పుడు మార్గదర్శకత్వం వహిస్తున్నారు' అనుకుంది ఇందుమతి కోపంగా.

వెంటనే ఆ చివరి వాక్యాన్ని కొట్టేసి తిరిగి రాయడం మొదలెట్టింది—'సూసైడ్ కాదు భర్త జీవితం రాయడం ఎసైడ్ అవ్వాలనీ, తను చదివిన ఎం.ఏ.కు సార్థకత చేకూర్చాలనీ నిర్ణయించుకుంది. అలా నిర్ణయించుకున్నాక కానీ నిద్రపట్టలేదు సావేరికి!'

కథ పూర్తవ్వడం, అదీ అందమైన ముగింపుతో పూర్తవ్వడం.... చాన్నాళ్ళ తర్వాత ఇందుమతి మొదటిరకం నవ్వునవ్వింది ఆనందంగా!

ఆలోచించాక అర్థవంతంగా ఉన్నట్లు తోయడంతో కథకు ఆ పేరు పెట్టి నిద్రలోకి జారుకుంది ఇందుమతి, ఎం.ఏ.. ఆమె పెట్టిన పేరు ఇదే... 'ఈ తరం కథ'!

★



—మా మమ్మీకి డ్యాన్స్, డ్రైవింగ్, కరాటే, జూడో అన్నీ వచ్చు గర్వంగా చెప్పాడు రమేశ్.

అయితే మీ నాన్నకి వంట చేయడం బాగా వచ్చుండాలే అన్నాడు సునీల్.

పి. అవంతి
మల్లికార్జుననగర్